ప్రద్యుమ్నుడు లోకాన్నేలే సమయం...

సైమ్ ఆఫ్ స్టుపిడ్ క్యుపిడ్.....

దాంపత్యతెరల చాటున ఈ గదిలో యధేచ్ఛగా కొనసాగే వ్యభిచారానికి మౌన పీడితను.....

నే భార్యను..... భరించబడేదాన్ని.

కానీ ప్రస్తుతం వల్లని చీకటి పాపంలాంటి పశువాంఛతో నాపైన ప్లవించే మొగాడిని విశృంఖలంగా భరిస్తున్న దాన్ని.

మోహంలో మోటుతనం..... రతిలో రాక్షసత్వం...

...రసికతకి చిహ్నాలు అనుకునే ఈ మగాడు నా భర్త... నా పచ్చని శరీరంపైన వల్లని గుర్తులు, ఆయన సరస చిహ్నాలు...

రెండు సంవత్సరాలుగా నాకు ప్రతిరాత్రి కాళ రాత్రే....

క్షణాల్లో చల్లారిపోయే తన ఉద్రేకం, భార్య దృష్టిలో తనని నాజమ్మను చేస్తుందన్న మానసికాందోళనే ఈ వికృత చేష్టలకి కారణమేమో అన్పిస్తుంటుంది నాకు.

ఇన్ ఎఫిషియేన్సీని దాచే రాక్షస క్రీడే ఈ విపరీత ధోరణి.

ఆ చేతగాని తనాన్ని గుర్తించనట్లు, తన్మయిలా కళ్ళు అరమోడ్పులు చేయకుంటే ఆ చిత్రహింస మళ్ళీ కంటిన్యూ అవుతుందనే భయంతోనే నటిస్తాను... రెండు సంవత్సరాలుగా నా భౌతికదేహంలో లైంగిక వాంఛలు చచ్చిపోగా, బాధని పంటినొక్కుల మధ్య బంధించి, నేనభినయించే ఆ నటనే అతనికి ఆనందాన్ని ఇస్తుంది.

అలసిన ఆ శరీరం సొలసి నిద్రలోకి జారిపోతుంది.



'హాయ్ గుడ్మార్నింగ్! హోప్ యూహాడ్ ఏ నైస్ స్లీప్ విత్ రొమాంటిక్ డ్రీమ్స్... అంటూ ఉదయాన అతని పలకరింపుతో, నవ్వుభాస్వరంలా భగ్గుమనే హృదయం జీవంలేని నవ్వు ముఖానికి పులుము కుంటుంది.

ఇలా వేల సంసారపు పంజరాలలో సాంప్రదాయ బందీలు ఎందరో...

ఈ బందీల గొడు సభ్యసమాజానికి అక్కరలేదు. పతిదేవుళ్ళ చరణ ఛాయల్లో హత్య చేయబడ్తున్న ఆ బందీల వ్యక్తిత్వాల ఊసు పట్టించుకునే నాధుడే లేడు...

అణకువ, సహనం ఆభరణాలుగా కట్టుబాట్ల కారాగారంలో విధిలేక ఒదిగి ఉన్న ఆడుదాన్ని... నేను అనుకూలవతినైన సతిని...

పెట్రోల్ బంక్ దగ్గర చాంతాడులా ఉంది వాహనాల క్యూ...

కొత్త బడ్జెట్లో పెట్రోలు రేటు పెరిగిన ఫలితంగా కన్పిస్తున్నాయి 'నోస్టాక్' బోర్డులు.

స్కూటర్ దిగి, క్యూకి దూరంగా నిల్చొన్నాను.

అప్పుడు కన్పించాడు మార్టిన్, 'మారుతి'ని రివర్స్ చేస్తూ...

మార్టినేనా?....

మెర్క్యురీ లైట్ అతణ్ణి స్పష్టపరుస్తుంటే మరింత పరిశీలనగా చూశాను. అవును. అతనే... నేను చీకట్లో ఉన్నానుకదా. అందుకే కన్పించి ఉండను... ఇప్పుడెక్కడుంటున్నాడో...?

మరిక ఆలోచించనివ్వకుండా వచ్చింది స్కూటర్ పెట్రోల్ పోయించుకుని.

★ ★ ★ ★ ★ ★

నేను ఆలోచించకున్నా మరో వారంలోపలే కన్పించాడు మార్టిన్.

ఆ సాయంత్రం మేమిద్దరం సినిమాకు వెళ్ళాం. థియేటర్ దగ్గర ఎప్పుడు చూశాడో చాలా వేగంగా వచ్చేశాడు 'హాయ్ సుజీ' అంటూ...

'హౌ ఆర్ యూ సుజీ? అబ్బా రెండు సంవత్సరాలయ్యింది కదా నిన్ను చూసి ఇప్పటికి... అంటే అంకుల్ ఎలా ఉన్నారు? మీ హబ్బీయే కదా? హల్లో ఐ యామ్ మార్టిన్. హౌడుయూడు ...' ప్రశ్నలు, పలకరింపులు, పరిచయాలు కానిచ్చేశాడు.

'హల్లో ఐయామ్ శ్రీపతి...' తప్పని సరై చెయ్యి కలుపుతూ, ఎవరన్నట్లు నావంక చూశాడు మా ఆయన. కాస్త అసహనంగా, మరికాస్త అనుమానంగా...

'నేనెవరనే కదా మీ డౌట్?' సుజీ కాలేజ్ మేట్ని అంటే చాలదు. తనకి ప్రేమ దరఖాస్తు పెట్టుకొని, రిజెక్ట్ చేయబడ్డవాళ్ళలో ముఖ్యుణ్ణి...' నవ్వుతూ చెప్పాడు మార్టిన్.

వీలు చిక్కినప్పుడల్లా తన గర్ల్ ఫ్రెండ్స్ గురించి, తన కృష్ణలీలల గురించి ఊదరగొట్టేసే మా శ్రీవారు, తన భార్యతాలూకు భగ్నప్రేమికుడి మాటల్ని అరిగించుకోలేక, జీవంలేని నవ్వు పాలిపోయిన ముఖానికి పులుముకుంటున్నారు.

'సుజీ' అనే మార్టిన్ సంబోధన, ఆయన్ని మరింత ఇబ్బంది పెడ్తూ, ఆయన ఇబ్బంది నాకు సరదా కల్గిస్తుంది.

నా జీవిత భాగస్వామి ఎన్నడూ ఇంత ఇంటిమసితో పిలవలేదు.

'ఓయ్!' 'ఏయ్!', పైత్యం ఎక్కువైతే 'డార్లింగ్' అంతే...

'మిస్టర్ సుజీపతి! టికెట్స్ తీశారా? తీసు కావాలా?' కౌంటర్ వైపు కదలబోతూ అడిగాడు మార్టిన్.

'నో మార్టిన్! వేరే ఎంగేజ్మెంట్ ఉంది. సడన్గా గుర్తుకొచ్చింది. సీయూ, దెన్....' అంటూ, ఎవరో తరుముతున్నట్లు, నా చేతిని బాడీ నుండి వేరుచేసేంత బలంగా లాక్కెళ్ళబోయాడు మా ఆయన.

అంత త్వరగా వదిలితే, అతను మార్టినెలా అవుతాడు?

'వాట్ సుజీ? ఇంతకాలానికి కల్సాను, ఈ రెండు సంవత్సరాలూ స్టోర్ చేసిన కబుర్లు చెప్పాలి. నా కబుర్లు వినాలి. కనీసం ఇంటికి కూడా ఇన్వైట్ చేయకుండా మీ వారితో అలా 'పరుగులు తీస్తున్నావ్...?!

'సారీ మిస్టర్ మార్టిన్! రేపట్నుంచి నేను క్యాంప్ కెళ్తున్నాను. సుజాత కూడా నాతో వస్తుంది. మిమ్మల్ని ఆహ్వానించ లేకపోతున్నందుకు చాలా బాధగా ఉంది...' చెప్పేస్తున్నాడు అపర హరిశ్చంద్రుడు శ్రీపతి.

కపట కర్టెసీ కర్టెన్లు, మేనర్స్ ముసుగులు చాటున ఆయన ఆడుతున్న అబద్ధాలు కంపరం కల్గిస్తున్నా, మౌనాన్ని ఆశ్రయించాను.

ఎందుకంటే నేనిదివరకే చెప్పాను, నేను అనుకూలవతినైన అర్ధాంగిని.

మార్టిన్ గురించి మా ఆయన గుర్తు చేయకపోవడం, వల్లనేమో మార్టిన్ తలపుల్లోకి రాలేదు. ఆహ! కాదు. నేరానివ్వలేదు.

కానీ మరో రెండురోజుల్లో సంభవించిందో సంఘటన మార్టిన్ను మళ్ళీ గుర్తుకు తెచ్చేట్లు...

# శిశిరంలో శరత్కాంతి

మాఇల్లు కాలనీలో కొద్దిగా విసిరేసినట్లు చివర్న ఉంటుంది. ఇంటివెనకంతా పొదలు, పొలాలే...

ఆరోజు ఆదివారం కావడంచేత ఇంటిదగ్గరే ఉన్నాడీయన.

'ఓయ్! తలపగిలిపోతుంది. కాఫీ కలుపు...' అని కిచెన్‌లో ఉన్న నాతో చెప్తూ, నిలువుగుడ్లేసుకొని పడికి పోసాగాడు.

ఆ భయం నన్నుచూసి కాదండోయ్. ఏ పొదల్లోంచి వచ్చిందో, నాకు రెండడుగుల దూరంలో జరజరమంటున్న పాముని చూసే ఆ వణుకుడు.

నాకు తలనొప్పిగా ఉందంటేనే భరించలేని (భరించలేనట్లు మాట్లాడే) నా భర్త నా మానావ నన్ను వదిలేసి పారిపోయాడు క్షణాల్లో.

అదేం ప్రమాదకరమైన పాముకాదని, దాన్ని పచ్చడి బండతోనే కొట్టి చంపాక అర్థం చేసుకొని, 'క్షురతెచ్చేందుకు వెళ్ళానని' అబద్ధం ఆడాడన కోండి.

ధైర్యసాహసాల పరంగా విభజన చేసుకున్న నామనస్సులోకి, మా ఆయనతో పోల్చబడుతూ వచ్చాడు మార్టిన్.

నేను డిగ్రీ ఫస్టియర్‌లో ఉన్నప్పుడు కెమిస్ట్రీ లాబ్‌లో ఎక్స్‌పెరిమెంట్ చేస్తున్నాము. అప్పుడు ఓ మూలనుండి బాంబుపేలినంత శబ్దమయ్యింది. ఆ అదుటుకు లాబ్ ఆమూల కొంత ధ్వంసమయ్యింది కూడా.

అయోమయం.. ప్రాణభీతి,... రెండూ కల్సి, అందరూ భీత విహ్వలులై పరుగులు తీశారు. ఈ హడావిడిలో బున్‌సెన్ లాంప్ స్లైవ్ నాచీరనంటు కోవడం, అప్పుడే పగిలిన గ్లాస్‌కంటైనర్స్ లోని ఆక్సిజన్ మంటల్ని ఉధృతం చేయడం క్షణాల్లో జరిగిపోయాయి.

ఎప్పుడొచ్చాడో మార్టిన్, భయంతో స్పృహ తప్పుతున్న ముందు, తమ నాచీర నా నుండి వేరు చేయడమే గుర్తు.

అసలకి సోడియం ఎజైడ్ పౌడర్ పడి ఉన్న మెటల్ ప్లేట్స్‌మక్లీన్ చేసే ఉద్దేశంతో లాబ్ అసిస్టెంట్ ఇస్మాయిల్, వాటిపైన వైర్ బ్రష్‌తో ఫ్రిక్షన్ అప్లయ్ చేయడమే ఈ ఎక్స్‌ప్లోజన్‌కి కారణమని తర్వాత తెల్సింది.

ఈ ప్రమాదంలో నాకేం కాలేదుగానీ, మార్టిన్‌కు చేతికి బాగానే వచ్చాయి బొబ్బలు. అతనికి కల్గిన బాధ తీవ్రత ఏస్థాయిలో ఉన్నా, నేను చెప్పగలిగిన పదం చాలా చిన్నదేకదా.



## బహుమతులివ్వడం నేర్చుకోండిమరి!

అమితాబ్ ... ప్రత్యేకత ... చేస్తారు.

అమితాబ్ ఈ మధ్య జయప్రదకు ఓ బహుమతి ఇవ్వాలనుకున్నాడు. ఆ బహుమతి ఖరీదు 1000 ... ఆ ఖరీదు ... ... ... ... కట్టి మరీ బహూకరించాడు అమితాబ్.




౦'థాంక్యూ'.

మార్టిన్ నాకు ఒక సంవత్సరం సీనియర్. ఎలక్షన్ టైమ్‌లో మొదటిసారి చూశాను. ఫ్రెండ్స్! వీడు మన కాండిడేట్.... 'తిలక్'లా చెప్పాలంటే 'మావాడే మహా గట్టివాడు' ఈ గట్టివాడికి మీ గట్టి సపోర్ట్ ఇస్తారని నాకు బాగా నమ్మకం... అంటూ ప్రెసిడెంట్‌గా పోటీ చేస్తున్న వ్యక్తిని, సరాసరి లేడీస్ వెయిటింగ్ రూమ్‌లోకి వచ్చేసి పరిచయం చేసినప్పుడే నేను చూసింది.

అతనిలో ప్రత్యేకత అతని ముక్కు...

కోటేరేసినట్లు... పట్టుదల ప్రతిఫలించేటట్లు ... సూటిగా ఎప్పుడూ కొద్దిగా మాసి, పచ్చని చెంపమీద ఆకుపచ్చగా కన్పించే చిరుగడ్డం మరో ఆకర్షణ.

ఆ తర్వాత అప్పుడప్పుడు కన్పించినప్పుడు పలకరింపుగా నవ్వే పరిచయం తప్ప మరేంలేదు.

నాన్న — అమ్మకూడా చెప్పిన మీదట, మార్టిన్‌ను ఇంటికి ఆహ్వానించాను.

'డియర్ అంకుల్!' సమయానికి దేవుడిలా వచ్చి మా అమ్మాయిని కాపాడావు బాబూ... అంటూ మూవింగ్‌గవ్‌ డైలాగ్స్ చెప్తే నాకిష్టం లేదు. కేవలం 'కృతజ్ఞతలు', 'మేన్షన్ నాట్స్' ఎక్స్‌ఛేంజ్‌కే మన మీటింగ్ అయితే, ఇప్పుడే నేవెళ్ళిపోతాను. సుజీ ఫ్రెండ్‌గా, మీకు అప్పుడిగా మీకు అన్పిస్తేనే మాట్లాడుకుందాం...' మాసిన గడ్డాన్ని రుద్దుకుంటూ, సీరియస్‌గా అన్న మార్టిన్ నా హృదయసీమలో అడుగుపెట్టిన తొలి పురుషుడు (మలిపురుషుడు కూడా).

కానీ ఆ భావం కల్గడానికి నావయస్సు, మనస్సు ఎంత కారణమో, దాన్ని అంతరాంతరాలలోనే బంధించి, బయటపడేందుకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్త పడేందుకు చిన్నతనం నుండీ నాకు నూరిపోయబడిన సాంప్రదాయాలు, కట్టుబాట్లు, ఆచారాలు అంత దోహదకారులయ్యాయి.

తర్వాతర్వాత అతనెన్నిసార్లు ఇంటికి వచ్చినా, ఎన్నిమార్లు మాట్లాడినా, మనం దర్పణమైన

— సురేష్ నుగాని



ముఖంలో నా భావ ప్రతిబింబం కన్పించకుండా చాలా జాగ్రత్తపడ్డాను.

ఆ సంవత్సరం కాలేజ్ ఆన్యువల్ ఫంక్షన్‌లో ఓనాటిక వేద్దామని నాతో ప్రపోజ్ చేశాడు. అతనే రాశాడానాటిక. ముందు సందిగ్ధపడినా,నా పాత్ర స్వభావం తెల్సి, మరో ఆలోచన లేకుండా నా అనంగీకారాన్ని తెలియజేశాను.

'ఒక అమ్మాయి నలుగురు మగవాళ్ళని ప్రేమిస్తుంది. ఒక్కొక్కటిలో ఒక్కొక్క గుణాన్ని ఇష్టపడ్తుంది. తనని ప్రేమిస్తున్న ఆ నల్గురు యువకుల్ని అడుగుతుంది అందరం కలిసే సహజీవనం చేద్దామని ఆమెను స్టేజ్ మధ్యలో వదిలేసి వారు తలోదిక్కు పరుగులు తీయడం ఆనాటికకు ముగింపు.

ఆ నాటికలోని అబ్నాడిటికి నాకు తల తిరిగిపోయింది. నాటిక చివర్లో తెరవెనక సూత్రధారి ముగింపు వాక్యాలే మార్టిన్ ఆలోచనలు.

'స్త్రీ హృదయంలో ఒక్కరికే చోటుంది, ఆమె జీవితంలో ఒకరికే స్థానం...' వంటి సూత్రాలు ట్రాష్ సుజీ. మనస్సును బంధించి, నిర్దిష్టమైన పరిధిలో బౌండ్ చేయడం పెద్దనేరం. అసలు ప్రేమంటే ఏమిటి? మనలో లేని, లేదా మనం కోరుకునే ఐడియల్ క్వాలిటీస్ ఎదుటి వ్యక్తిలో గోచరిస్తే, మన మనస్సు చేసే ఎప్రిషియేషన్ ప్రేమ. ఒకతన్ని ఇష్టపడి, మరికొన్ని ప్రత్యేకతలు గల మరొకడ్ని ప్రేమించడం, ఎమ్.ఎస్. గానానికి పులకిస్తూ, 'రవి — శంకర్'ను ఆస్వాదించడమే అవుతుంది. అంతే. నా హీరోయిన్ కూడా, ఒకడి అందాన్ని మరొకడి తెలివిని... ఇలా ఒక్కొక్క మగవాడి లక్షణాల్ని ఇష్టపడి, వారిని ప్రేమించింది. ఏ ఒక్కడితోనో జీవితయాత్రను కొనసాగించి, మిగిలిన ముగ్గుర్ని వదులుకోవటం ఆమెకిష్టంలేదు.


'జీవన సాహచర్యం' అంటే కేవలం సెక్స్ కాదు ఆమెదృష్టిలో... ఆ 'సెక్స్'కి లీస్ట్ ప్రియారిటీ గనుకనే. ఎవరి సాహసాన్ని నడులు కోలేక ఆ నిర్ణయం తీసుకుంది. నిజ జీవితంలో అది అసాధ్యం కావచ్చు. వాస్తవికతకు అందకపోవచ్చు. కానీ, సనాతనధర్మ చట్రాల్లో స్త్రీని బంధించేస్తున్న, ఈ కుహనా సమాజానికో వెన్ను చరుపులా ఉండాలి నా నాటిక.

అతని వాదం సబబో, కాదో నేను తర్కం చేయలేదు. కానీ అది నా జ్ఞాపకాలలో ఇంకా సజీవంగానే ఉంది.

మనస్సును చంపుకోవడం, భావ ప్రకటనలో స్వేచ్ఛనణుచుకోవడం మార్టిన్ చెప్పినట్లు నేరా లయితే, శిక్షార్హురాలైన మొదటి నేరస్తురాల్ని నేనే.

నాలోని ఆ నేరప్రవృత్తే నా పెళ్ళి విషయం లోనూ మూగదాన్ని చేసింది.






ఓ సాయంత్రం మా ఇంటికొచ్చిన మార్టిన్, ఇంట్లో హడావిడి చూసి, నాన్ననడిగి ఉంటాడు, పెళ్ళిచూపులకి నన్ను అమ్మ అలంకరిస్తుంటే, నేరుగా వచ్చేశాడక్కడికి.

'ఏం ఆంటీ? సుజీని ఎగ్జామ్‌కి ప్రిపేర్ చేస్తున్నట్లున్నారు...'

ఆ సమయంలో అతని ఉనికి నచ్చనట్లు అమ్మ ముఖమే చెప్తుంది. బలవంతాన నవ్వుతూ 'అవు నయ్యా....' అంది.

'ఓ.కె. ఆల్ దబెస్ట్ సుజీ... ఈ టైమ్‌లో నేనుండి, ఆ వచ్చేవాళ్ళని బెదరగొట్టడమెందుకులే, సీయూ...' అంటూ వెళ్ళిపోయాడు అమ్మబాధని గుర్తించినట్లు.

మళ్ళీ మర్నాడే ప్రత్యక్షం 'రిజల్ట్ ఏమిటంటూ' ...

'తర్వాత కబురు పెడ్తామనడం షరా మామూ లే కదా...' అనికూడా తనే అన్నాడు.

అమ్మ కాఫీకి వెళ్ళడంతో, ఒంటరిగా ఉన్న నాతో చెప్పాడు తన మనస్సులోమాట. హృద్యంగా, కడురమ్యంగా కాదు... సాధారణంగా, కొద్దిగా డొంక తిరుగుడులా కూడా.

'వాట్ సుజీ? ఏమిటి పెళ్ళిచూపులు? 'ఇంతమంచి అల్లుడు ఎదురుగా కన్పించడం లేదా?' అని అంకుల్‌ని అడిగేయునా?...'

అడిగితే సంభవించే పరిణామాల్నేకాదు, కనీసం 'అతనలా అడగడాన్ని' సైతం ఊహించలేక పోయాను. అమ్మ, నాన్నకు అతనంటే ఇష్టమే... తమ కూతుర్ని ప్రాణాపాయం నుండి రక్షించాడన్న కృతజ్ఞత వల్ల కల్గిన ఇష్టం... అయితే ఎంత కృతజ్ఞతా భావం ఉన్నా, సంధ్యవార్చి, గాయత్రి మంత్రాన్ని జపించనిదే పచ్చి మంచినీళ్ళు ముట్టని నాన్న, మార్టిన్ తాకిన కాఫీకప్పు సైతం అగ్నిశుద్ధి చేసి, ఇల్లంతా పసుపు నీళ్ళతో ప్రక్షాళనం చేసే అమ్మ, వర్ణాంతరానికి ఒప్పుకోవడం అసంభవం... అది తెలుసు కనుకనే తల ఊపాను 'వద్దు' అన్నట్లు....

'లాభం లేదు సుజీ! తెలుగు సినిమాలు నీకు బాగా చూపించి ఉండాల్సింది, ప్రమాదం నుండి రక్షించిన నెక్స్‌సీనే డ్యూయెట్ ఉంటుంది. నా కథలో క్లయిమాక్స్‌లో కూడా ఆ యోగం కల్గడం లేదు...' అని జోక్ చేసిన మార్టినే, 'రేపు నాపెళ్ళని'గా మాత్రం నీ పెళ్ళి చూసి, వధూవరుల్ని నేను శాలువాకప్పుకొని దగ్గుతూ ఆశీర్వదించడం, తర్వాత నేను అస్తమించే సూర్యుడి వైపు వెళ్ళిపోవడం, కుదరదు 'సుజీ. నీకు పెళ్ళయ్యింది. కనుక, నీ మీద 'లవ్'కి ఫుల్‌స్టాప్ అని కూడా అంటే కుదరదు. నీకు పెళ్ళయినా, నీకన్నా నచ్చిన అమ్మాయిని నేను మళ్ళీ ఇష్టపడినా, నాది నాన్‌స్టాప్ ఎండ్ బౌండ్ లెస్ లవ్ ఆన్ యూ... మా నేధన ఒకడున్నాడులే వాడు బెంగుళూరులో ఏదో కెమికల్స్ ఫ్యాక్టరీ పెట్టాడట ... పార్టనర్‌గా రమ్మని పోరుతున్నాడు. ఈ రోజే వెళ్తున్నాను. మళ్ళీ మనం కలుస్తామనే అనుకుంటు న్నాను...' అంటూ శుభాకాంక్షలు చెప్పి వెళ్ళిపోయి నప్పుడు ఎంత దాచినా అతని ముఖంలో కదలాడిన నీలినీడలు నా దృష్టిని దాటిపోలేదు...

మనుషుల్లో రిజిడ్ ఉంటారు.

కొందరు 'రిజిడ్'లా అన్పిస్తారు. అన్పించేలా కన్పిస్తారు. నిజానికి వాళ్ళు చాలా సెన్సిటివ్. అటువంటి మనుష్యుల కేటగిరిలోని వాడే ఈ మార్టిన్. అతను వీడ్కోలు చెప్తున్నప్పుడు కూడా బాధారహితంగా ఉండిపోయి నేనభియించిన నటన ఇప్పటికీ కొనసాగుతోంది.

★ ★ ★ ★ ★ ★

మార్టిన్ తాలూకూ ఆలోచనలకి జీవ చైతన్యం ప్రాప్తించినట్లు, నా ముందు ప్రత్యక్షమయిన అతన్ని చూసి కలో, నిజమో అర్థంకాక తెల్లబోయాను.

'కల, వైష్ణవ మాయా కాదు సుజీ. నిజమే. ఇంటి అడ్రస్ ఎలా తెల్సిందనేనా? నామనస్సుంటే మార్గముందని అంటానే గానీ, మిమ్మల్ని రహస్యం గా ఫాలో అయ్యి కనుక్కున్నానని చెప్తానా?' చేతిమీద చిన్నగా గిల్లి, నేను సర్దుకుంటున్నప్పుడు చెప్పాడు.

అదేమాట... అదే నవ్వు...

''ఇంత సిగ్గులేని వాడేంటా?' అని అన్పిస్తుందా సుజీ...!'

తల అడ్డంగా ఊపుతూ 'అహహ...' కంగారు పడ్డాను...

'ఇప్పుడే కాదు డియర్, నువ్వు పరిచయం అయినప్పటి నుంచీ నాది అదే స్థితి... నీ భావాలేమిటో, నీ ఎంబిషన్సెలా ఉన్నాయో, నీ మనస్తత్వం ఎటువంటిదో నాకు అంతుపట్టక పోవడానికి కారణం, నువ్వు 'శ్రోత' దశనుదాటి, 'వక్త' దిశకు రాకపోవడం. సిగ్గులేని వాడ్ని కనుకనే, బోర్ ప్రసరించే నా 'ప్రజెన్స్'ని గంటల తరబడి ప్రజెంట్ చేసే వాడిని. నా ముందు సరే, ఇప్పుడు కూడా కేవలం వినే స్టేజ్‌లోనే నువ్వుంటే చాలా నష్టపోతావు.

అసలు నిన్ను చూస్తుంటే, నష్టపోతు న్నట్లే కన్పిస్తున్నావ్ కూడా. నేను సున్నితమైన ఆలోచనలు లేనివాడ్ని. 'స్పందనలు', 'రాగరంజిత హృదయాలు...' అనే మాటల అర్థం తెలుసుకోలేని జడుడ్ని. అందుకేకాబోలు గాజు మేడల్లో, పాలరాతి బొమ్మల్ని దాచుకున్నంత అపురూపంగా తమ భార్యల్ని చూసుకునే భర్తలు నాకంటికి జైలర్స్‌లా కన్పిస్తారు.

ఆ పాలరాతి శిల్పాల పోగకళ్ళు, ప్రస్తుతం నీ కళ్ళలానే గాజుకళ్ళలా భావరహితంగా తోస్తాయి. నిన్ను కల్సేందుకు ఈ రెండ్రోజులు ఎందుకు జాగు చేశానో తెలుసా ? మీ జైలర్ మనఃస్థితి ఈ పంజర పరిస్థితి ఎస్టిమేట్ చేసేందుకే... కానీ సుజీ, నేను జీవితంలో ఇప్పటివరకూ అమితంగా ఇష్టపడిన వ్యక్తి అదృష్టాన్ని చూసి అందరూ అసూయపడాలి అనుకున్నానే గానీ, ఇలా జాలిపడాలి అని మాత్రం కోరుకోలేదు.

మార్టినింత మృదువుగా, మాట్లాడటం ఇదే మొదటిసారి. ఆ లాలనకి కరిగిపోయాను నేను. అమ్మ దగ్గర కూడా బయటపడని నా వేదన చెలియా కట్టదాటి, కన్నీళ్ళ రూపంలో అతని గుండెల్ని తడిపేసింది.

'ఇంత నిస్సారమైన, నిరర్థకమైన బ్రతుకు కన్నా, చావే మేలనిపిస్తుంది మార్టిన్....' అన్నాను.

నా వ్యథకి అక్షర రూపం ఇస్తూ.... హృదయభారం కరిగి, కన్నీళ్ళతోపాటు కొట్టుకు పోయాకనే నోరు విప్పాడతను.

'స్త్రీ ప్రతిభ ఇటువంటి భర్తల మూలాన ఎలా నిర్వీర్యం అవుతుందో అర్థమవుతుంది. ఎనీవే! గతించిన గతం తాలూకు సంవాదాలతో కాలయాపన అనవసరం. ఈవెనింగ్ డ్రైవ్‌కి మనిద్దరికీ రిజర్వేషన్ చేయిస్తున్నాను.

నువ్వు నాతో రాబో తున్నావ్. అగు మరేం మాట్లాడకు. ఎవరో ఏదో అంటారనీ, అనుకుంటారనీ కాకుండా, నీ మనఃసాక్షి ప్రామాణికంగా, అంతర్వాణి అనుగుణం గా ఆలోచించు. నీకోసం ఎదురుచూస్తూ ఉంటాను. సాయంత్రం ఆరుగంటలకే...బై...!

మార్టిన్ వెళ్ళిపోయాడు. ఇంట్లోంచి మాత్రమే ...

అతని మాటలు మదిలో, ఈ గదిలో ప్రతిధ్వనిస్తున్నట్లు ఉన్నాయి.

★★★★★★

ప్రపంచదేశ సంస్కృతుల్లో మన భారతీయ సంస్కృతి తలమానికమైనది. ఎన్నో దేశాలు ఇష్టపడే వివాహ వ్యవస్థ మన హిందూ వివాహ వ్యవస్థ...' అంటూ మురిసిపోయేది అమ్మ... కానీ ఆ సంస్కృతేమిటో, నాకెప్పుడూ చెప్పలేదు.

మగ మహారాజుల కనుసన్నల్లో, అణిగిమణిగి, క్షణక్షణం రాజీపడ్తూ, అణుకువ పేరుతో చేసుకునే ఆత్మవంచనా సహిత సహజీవనమే దాంపత్యమైతే, ఆ పవిత్ర దాంపత్యబంధాన్ని నిర్వచించి, ఆదర్శ వివాహ వ్యవస్థని నిర్దేశించిన పోకాల్డ్ సభ్య సమాజపు సంస్కారులారా! సంస్కర్తలారా!! మీ నైతిక సిద్ధాంతాల బంధనాల్ని తెంచుకొని వెళ్తున్నాను. కల్తీ వ్యవస్థలో, కసాయి కట్టుబాట్లతో కాంప్రమైజ్ అయ్యేకన్నా...

జీవనాన్ని జీవచ్ఛవంలా సాగించేకన్నా...

...నా సౌఖ్యాన్ని, నా శ్రేయస్సుని వెదుక్కుంటూ వెళ్ళిపోతున్నాను. కాకుంటే, మీ శిష్టాచార న్యాయస్థానంలో చర్చనీయాంశంగా, ఓ ముద్దాయిగా ఉంటాను. నాలుగు రోజుల తర్వాత, ధర్మసంస్థాపనే ప్రధాన కర్తవ్యంగా గల మీరు, ఈ లేచిపోయిన మనిషి ఊసు, ఆ వ్యవహారాల వత్తిడిలో మర్చిపోతారు... అంతే...

మీరు మర్చినా, మననం చేసుకున్నా, మార్టిన్ తోనే నా పడక...

ఈ రైల్వే కంపార్ట్‌మెంట్‌లోకే కాదు...

అతని జీవితంలోకి కూడా...

౦౦౦

# మరపురాని రోజు



నాకు యుక్త వయస్సు వచ్చినప్పటి నుంచీ సినిమా పరదా ఉండేది. సినిమాల్లో సక్సెస్ అయి పేరు సంపాయించాలని కోరుకున్నాను. టివి ద్వారా అంత పేరూ సంపాయించుకున్నాను. అయితే 17 సంవత్సరాల కిందట స్టేజి నటుడిగా ఉన్నపుడు ఓ పిల్లాడు నా ఆటోగ్రాఫ్ తీసుకున్న రోజును మాత్రం నేను మర్చిపోలేను అంటున్నాడు మోహన్

# 'దివ్య' భారతం



'దుష్మన్ జమానా' చిత్రం షూటింగ్‌లో జంటగా నటిస్తున్న అర్మాన్ కోహ్లీ, దివ్యభారతి షాట్ అయిన వెంటనే మేకప్ రూంలోకి పోయి తలుపు వేసుకుంటుంటే సెట్‌లో వారంతా ఒకటే గుసగుసలు. 'దివ్య ఒక బొమ్మలాంటి పాప' అంటూ కామెంట్ చేస్తున్నాడు అర్మాన్ కోహ్లీ.